DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 14-04-2026

## అభివృద్ధిని అడ్డుకోవడమే..
# అటవీశాఖ లక్ష్యమా..?

- ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయికి కరెంట్ లైన్ వద్దనె.
- కమలాపురం నుంచి సప్లయి ఇస్తె తరచూ అంతరాయం,,,
- ఓ మండలస్థాయి రెంజర్ బెదిరింపులు.. వసూళ్లె,,,

10





2

# బస్తర్ అడవుల్లో
# భారీ ఎన్ కౌంటర్



ఏటూరునాగారం క్రైమ్,ఏప్రిల్ 13,(డీడీ9 వార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ అడవుల్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో భారీ ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఒక మహిళా అగ్రనేత మృతి చెందినట్లు సమాచారం.బస్తర్ అడవుల్లో మావోయిస్టులు మకాం వేసినట్లు పక్కా సమాచారం తో పోలీసులు కూంబింగ్‌ను ఉద్ధృతం చేశారు. ఈ క్రమంలో మావోయిస్టు దళం తారసపడగా, వారిని లొంగిపోవాలని హెచ్చరించారు. అయితే వారు కాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి.

- మావోయిస్టులు మకాం వేసినట్లు భద్రతా బలగాలకు పక్కా సమాచారం
- అడవుల్లో కూంబింగ్ చేపట్టిన పోలీసులు
- మకాంను చుట్టుముట్టి లొంగిపోవాలని హెచ్చరిక
- లొంగిపోకుండా కాల్పులకు దిగిన మావోయిస్టులు
- ఇరువర్గాల మధ్య హోరాహోరీ ఎదురు కాల్పులు
- ఎదురు కాల్పుల్లో ఒక మహిళా అగ్రనేత మృతి
- మృతురాలిని రూపి అలియాస్ రంగబోయిన భాగ్యగా గుర్తింపు

## భద్రాద్రికి ఐదు పంచాయతీలే
# ప్రాణవాయువు..

- విలీనం అయ్యే వరకు విశ్రమించం!
- నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతా: రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి
- రామయ్య పాదాల చెంతకు చేరాలని ప్రజల ఆరాటం: ఏనుగుల రాకేష్ రెడ్డి
- భద్రాద్రి పునరేకీకరణ విస్తృత స్థాయి సమావేశంలో నేతల గర్జన

10



# ఎన్‌కౌంటర్‌లో రూపి అలియాస్ భాగ్య మృతి

- 2004లో మావోయిస్టు పార్టీలో చేరిన భాగ్య
- 25 ఏళ్లుగా కుటుంబానికి దూరం
- ఏరియా కమాండర్ స్థాయికి ఎదుగుదల
- అగ్రనేత విజయ్ ని పెళ్లాడిన భాగ్య
- రూ.25 లక్షల రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- 2025లో ఎన్‌కౌంటర్‌లో భర్త విజయ్ మృతి
- బుల్లెట్లకి బలైన దంపతులు
- తండ్రి మరణానికీ చివరి చూపుకి రాలేకపోయిన కూతురు
- తిరిగి వస్తుంది" అన్న తల్లి ఆశలు

2





హైదరాబాద్,ఏప్రిల్ 13,(డిడి9 వార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత రూపి అలియాస్ రంగబోయిన భాగ్య మృతి చెందడంతో మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# బస్తర్ అడవుల్లో భారీ ఎన్ కౌంటర్

- బస్తర్ ఏరియా కమాండర్‌గా పనిచేసినట్లు సమాచారం
- మృతురాలు తెలంగాణలోని సిద్దిపేట జిల్లాకు చెందినదిగా గుర్తింపు
- మిగతా మావోయిస్టులు అడవుల్లోకి వెళ్లినట్లు సమాచారం
- వారిని పట్టుకునేందుకు కూంబింగ్ మరింత ఉధృతం
- మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని బస్తర్ డీజీపీ పిలుపు

**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ అడవుల్లో మావోయిస్టులపై భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో భారీ ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఒక మహిళా అగ్రనేత మృతి చెందినట్లు సమాచారం.బస్తర్ అడవుల్లో మావోయిస్టులు మకాం వేసినట్లు పక్కా సమాచారం తో పోలీసులు కూంబింగ్‌ను ఉధృతం చేశారు. ఈ క్రమంలో మావోయిస్టు దళం తారసపడగా, వారిని లొంగిపోవాలని హెచ్చరించారు. అయితే వారు కాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య హోరాహోరీ ఎదురుకాల్పులు జరిగాయి.**



**ఏటూరునాగారం క్రైమ్,ఏప్రిల్ 13 ,(డీడీ9 వార్త)**

కాల్పులు ఆగిన అనంతరం అడవిలో గాలింపు చేపట్టగా ఒక మహిళా మావోయిస్టు మృతదేహం లభించింది. ఆమెను రూపి అలియాస్ రంగబోయిన భాగ్యగా పోలీసులు గుర్తించారు. ఆమె బస్తర్ ఏరియా కమాండర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. మృతురాలు తెలంగాణలోని సిద్దిపేట జిల్లాకు చెందినదిగా తెలిసింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మిగతా మావోయిస్టులు అడవుల్లోకి వెళ్లినట్లు సమాచారం. వారిని పట్టుకునేందుకు భద్రతా బలగాలు కూంబింగ్‌ను మరింత ఉధృతం చేశాయి. అలాగే మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని బస్తర్ డీజీపీ పిలుపునిచ్చారు.

# ఎన్‌కౌంటర్‌లో రూపి అలియాస్ భాగ్య మృతి

- మృతదేహం కోసం ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లిన కుటుంబ సభ్యులు
- గ్రామంలో విషాద ఛాయలు
- 25 ఏళ్ల నిరీక్షణ... కన్నీటిగా మారింది



**హైదరాబాద్,ఏప్రిల్ 13, (డిడి9 వార్త)**

ధర్మారం గ్రామానికి చెందిన రంగబోయిన నరసయ్య – లక్ష్మి దంపతుల పెద్ద కూతురైన భాగ్య... సుమారు 25 ఏళ్ల క్రితం, 2004లో మావోయిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరింది. అప్పటి నుంచి కుటుంబానికి దూరంగా ఉంటూ, దళంలో అంచెలంచెలుగా ఎదిగి ఏరియా కమాండర్ స్థాయికి చేరుకుంది. బస్తర్ అడవుల్లో భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో సోమవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఆమె మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. రూపిపై గతంలో రూ.25 లక్షల రివార్డు కూడా ప్రకటించారు. ఇదిలా ఉండగా... 2025లో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఆమె భర్త విజయ్ కూడా మృతి చెందడం గమనార్హం. దంపతులిద్దరూ ఎన్‌కౌంటర్‌లోనే మృతి చెందడంతో కుటుంబానికి వరుసగా దెబ్బలు తగిలినట్లైంది. తొమ్మిదేళ్ల క్రితం తండ్రి నరసయ్య మరణించినప్పటికీ... భాగ్య చివరి చూపుకైనా రాలేకపోయింది. ఇటీవల "మావోయిస్టు రహిత దేశం"పై కేంద్ర ప్రకటనలతో... కూతురు తిరిగి వస్తుందని తల్లి లక్ష్మి ఆశగా ఎదురు చూసింది. కానీ ఎన్‌కౌంటర్ వార్తతో ఆ ఆశలు ఒక్కసారిగా కూలిపోయాయి. రూపి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావడానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఛత్తీస్‌గఢ్‌కు బయలు దేరారు. ఒకవైపు ఎన్‌కౌంటర్... మరోవైపు 25 ఏళ్ల నిరీక్షణ... తల్లి కన్నీటి కథగా మారింది.

# జనగామలో 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' పోస్టర్ ఆవిష్కరణ – NHAI అంబులెన్స్ ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 13(డిడి 9వార్త )**
**buero**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' (ARRIVE-ALIVE) కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కలెక్టరేట్‌లో పోస్టర్ ఆవిష్కరణతో పాటు అంబులెన్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా రవాణా అధికారి (DTO) జి.వి.ఎస్. గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజా మహేందర్ నాయక్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అతిథులు NHAI ప్రజా సేవ అంబులెన్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రణాళికను విజయవంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ కలెక్టర్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని, ప్రజా సేవలో ఆయన అంకితభావం జిల్లాకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో





AMVIలు శ్వేతా, మహేష్ గౌడ్, సీఐ సత్యనారాయణ రెడ్డి, NHAI మరియు NH అధికారులు, అంబులెన్స్ సిబ్బంది, లారీ, ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ లలితాదేవి అష్టమ వార్షికోత్సవ,ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు..

**మణుగూరు.ఏప్రిల్ 13**
**(డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని సింగరేణి బంగ్లాస్ (సి టైప్) ఏరియాలో శక్తి స్వరూపిణిగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ లలితా దేవి అమ్మ వారి ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం నాడు శిఖర ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. అత్యంత కఠినమైన నియమ నిష్ఠలతో, ఉపవాస దీక్షలు పూనుకొని హోమాలు, యాగాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ సాగిన వేడుకల్లో అమ్మ వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది అమ్మవారి భక్తులు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని జై లలిత భవాని, జై జై లలిత భవాని అనే నామస్మరణ పలుకుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పరవశించారు. ఈ వేడుకలకు ఏరియా రధ సారధి జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ పుణ్య దంపతులు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మణుగూరు ఏరియా సింగరేణి సంస్థ ప్రగతి కోసం కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరి కుటుంబాల్లో పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రమాద రహిత సింగరేణి గా మణుగూరు ఏరియా ఎదగాలని వారు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిగా వచ్చిన అమ్మ వారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హాజరైనారు.ఆయన అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు . లోక కళ్యాణార్థం, సింగరేణి ఉద్యోగుల రక్షణార్థం ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ లలితా దేవి ఆలయ అష్టమ వార్షికోత్సవం, ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన వేడుక కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అమ్మ వారి కృపా కటాక్షములు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన తెలియచేశారు. ఆలయ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో భాగంగా

- **అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలు..**
- **రోడ్డు భద్రత - మనందరి బాధ్యత ----- పోలీసు శాఖ.**

**మణుగూరు.ఏప్రిల్ 13**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత మనందరి బాధ్యత నినాదంతో గ్రామసభను నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 తేదీ వరకు



రాష్ట్ర వ్యాప్తంగా Arrive Alive రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు కూనవరం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. కూనవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ నాగబాబు పాల్గొని తమ సందేశాన్ని వినిపించారు. ఆయన మాట్లాడుతూ..ప్రయాణం చేసే ప్రతి వ్యక్తి క్షేమంగా గమ్యస్థానానికి చేరాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే అరైవ్ అలైవ్ కార్యక్రమమని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని,అతివేగం పనికిరాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని ఆయన తెలిపారు. రోడ్డు భద్రత అంశం అనేది పోలీసుల బాధ్యతే కాదు అని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.అనంతరం కూనవరం గ్రామ సెంటర్ లో ఉన్న బ్లాక్ స్పాట్ ను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత, సిఐ నాగబాబు, ఎస్ఐ శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు మిడిదొడ్ల లోకేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# జనగామలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె కొనసాగింపు 6వ రోజుకు చేరిన ఆందోళన

**జనగామ, ఏప్రిల్ 13 (డిడి 9 వార్త)**
**బ్యూరో**

రాష్ట్ర TVAEJAC పిలుపు మేరకు విద్యుత్ శాఖకు చెందిన ఆర్టిసన్స్, అన్‌మ్యాన్డ్ కార్మికులు విధులను బహిష్కరించి చేపట్టిన నిరవధిక సమ్మె జనగామ డివిజన్‌లో 6వ రోజుకు చేరింది. కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళనను మరింత ఉధృతం చేస్తున్నారు.

గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని వారు ఆరోపించారు. రెగ్యులర్ ఉద్యోగులకు లభించే వేతనాలు, ఇతర సదుపాయాలు తమకు అందడం లేదని తెలిపారు. అదేవిధంగా NPDCL పరిధిలో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికులు తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని కూడా రెగ్యులర్ చేస్తూ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23 వేల మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటుండటంతో విద్యుత్ సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన మరింత తీవ్రం అవుతుందని స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో జనగామ చైర్మన్ ప్రభాకర్, కన్వీనర్లు బుర్ర మధు, బాల్నే సురేష్, కోచైర్మన్ గడిపే సురేష్, కోకన్వీనర్ బుస్స నవీన్ రెడ్డి, వైస్ చైర్మన్లు రాగుల రమేష్, బక్క రవి, సెక్రటరీ చిన్న మూతి సుధాకర్ సహా పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు అవగాహన సదస్సు

- **పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య**

**ఏప్రిల్ 13 డిడి9 వార్త**
**దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో సోమవారం నాడు గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ మోటార్ వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారుల ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రవాణా శాఖ నుండి రోడ్డు భద్రత గురించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాహన డ్రైవర్లచేత లక్ష్మీ నగరం గ్రామపంచాయతీ కార్యదర్శి రోహిణి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరియం రాజమ్మ పారా లీగల్ వాలంటీర్ వెంకటరమణారెడ్డి వార్డు మెంబర్లు నరేందర్ గ్రామ కార్యదర్శి రోహిణి మరియు ద్విచక్ర వాహనం డ్రైవర్లు ఆటో డ్రైవర్లు యజమానులు మండల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆణిముత్యాలు ..

- అభినందనలు తెలియచేసిన అధ్యాపకులు, తల్లితండ్రులు, గ్రామస్థులు..
- భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష.



మణుగూరు. ఏప్రిల్ 13 (డి డి 9వార్త)

ఇంటర్మీడియట్ బోర్డు వెలువరించిన ఫలితాల్లో భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం ,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామ వాస్తవ్యులు అయిన కుర్రి నరసింహారావు సుహాసిని దంపతుల కుమారుడు కుర్రి నాగసాయి కిరణ్ 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించాడు. సాయికిరణ్ ఖమ్మం లోని భవిష్య జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నాడు. దీంతో గ్రామస్థులు ,అధ్యాపకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

అలాగే మణుగూరు మండలం,చిక్కుడుగుంట గ్రామానికి చెందిన గుంటక నరసింహా రావు గారి అమ్మాయి అస్మిత కు 1000 మార్కులకు గాను 985 మార్కులు వచ్చాయి. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకుని దమ్మక్కపేట సర్పంచ్ శ్రీమతి మడి స్వరూప సోమవారం నాడు జరిగిన గ్రామసభ కు పిలిపించుకుని సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పై చదువులు కూడా ఇంతే కృషి,పట్టుదలతో చదివి తల్లితండ్రులకు, ఊరికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా...

- సమితిసింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ..

మణుగూరు. ఏప్రిల్ 13 (డి డి 9వార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుంచి 18 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నాడు సమితిసింగారం గ్రామపంచాయతీ ఆవరణ లో గ్రామసభను సర్పంచ్ & ఉప సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ,సీటు బెల్టు తప్పనిసరిగా వాడాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ దీనిని గుర్తు పెట్టుకోవాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఊకె కృష్ణవేణి,మాదాడి రాజేష్, బిరుదు రాజుల శ్రీదేవి, యస్ కె రహీం పాషా, వజ్జా వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, బొజ్జా త్రిమూర్తులు, ఎస్ గణేష్ రెడ్డి, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# OC 4 టాయిలెట్స్ లీకేజీలు అరికట్టి దుర్వాసనను నివారించాలి..

- కార్మికులు విధులు నిర్వర్తించే ప్రాంతాలలో శుభ్రత ప్రమాణాలు పాటించాలి..
- మణుగూరు ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.



మణుగూరు.ఏప్రిల్ 13 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. సింగరేణి కార్మికులు విధులు నిర్వహించే పరిసర ప్రాంతాలలో శుభ్రత ప్రమాణాలు పాటించాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. OC 4 ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గని నందు సింగరేణి కార్మికులతో పాటు ప్రైవేట్ కార్మికులు వందలాది మంది ఉపయోగిస్తున్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారి లెట్రిన్ ట్యాంక్ లు నిండి లీకేజీ ల రూపంగా మలినాలు బయటికి రావడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని తెలిపారు. మరుగుదొడ్లకు వెళ్ళే రహదారి వెంబడి గోతులు, పైప్ లైన్ లు అడ్డంగా ఉండడం వల్ల కార్మికులు ప్రమాదాల భారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. క్యాంటీన్ వెంబడి ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా మట్టితో కూరుకుపోవడం వల్ల నీటి సరఫరా నిలిచి విపరీతమైన దోమలు వృద్ధి చెంది కార్మికులకు హాని కలుగ చేస్తున్నాయని ఆయన తెలిపారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిజ్ కు సరిపడా ట్యాబ్ లు ఫిట్ చేయాలని తెలిపారు మరుగుదొడ్ల వెంబడే ఎలక్ట్రికల్ సెక్షన్, పంప్ సెక్షన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని లెట్రిన్ ట్యాంక్ ద్వారా వచ్చే లీకేజీల గ్యాస్ ల దుర్వాసన వల్ల కార్మికులు తలనొప్పి, వాంతుల భావన, అలసట, ఇరిటేషన్ కు గురిఅయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటువ్యాధుల బారిన పడి, ఆ ప్రభావం కార్మికుల ఆరోగ్యం పై పడి సంస్థ నష్టపోయే ప్రమాదం లేకపోలేదని సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరితగతిన సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్ గని ఫిట్ సెక్రటరీ సర్వే నరేష్, గని ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గిరిజన గురుకుల విద్యార్థినుల ప్రభంజనం

- స్టేట్ ర్యాంకు మార్కులతో మెరిసిన భద్రాచలం గిరి బిడ్డలు
- 93.71 శాతం ఉత్తీర్ణతతో భద్రాచలం గురుకుల కళాశాల రికార్డు
- ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థినులు







భద్రాచలం ఏప్రిల్ 13 డిడి9 వార్త

భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటి ఇంటర్ ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పిల్లలు మొత్తం 302 మంది పరీక్షకు హాజరుకాగా 283 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులై 93.71 శాతం, మొదటి సంవత్సరం పిల్లలు మొత్తం 291 మంది పరీక్షలకు హాజరు కాగా 259 మంది ఉత్తీర్ణులై 89 శాతం ఫలితాలు సాధించినట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో కే. భావన 438/440, ఎంపీసీలో బి వైష్ణవి 467/470, ఒకేషనల్ ఐఎంలో భానుశ్రీ 484/500 రాష్ట్రస్థాయి ర్యాంకు మార్కులు పొందినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో పి.ఎస్.టి.టి గ్రూపులో ఈ.కీర్తన 479/500, సీఈసీ గ్రూపులో పి సాయి లక్ష్మి 477/500, సి ఎస్ గ్రూపులో ఎం వరపూజశ్రీ 472/500, ఏటి గ్రూపులో కే పూజ 469/500, హెచ్ఈసి గ్రూపులో బి.కీర్తిక 461/500, యు.ఆర్.జె.సి ఎంపీసీ గ్రూపులో భానుప్రియ 455/470, బైపీసీలో ఏం పావని 423/440 మార్కులు సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో ఏం.దివ్య 979/1000, సిఎస్ గ్రూపులో కె హరిప్ప 974/1000, ఎంపీసీ గ్రూపులో అనిత 965/1000, హెచ్ఈసి గ్రూపులో టి అర్చన 963/1000, ఏటి గ్రూపులో పి అనూష 962/1000, పి.ఎస్.టి.టి గ్రూపులో కె జ్ఞానేశ్వరి 955/1000, ఐ యాం గ్రూపులో కె శ్యామల 940/1000, యు.ఆర్.జె.సి కి చెందిన ఎంపీసీ విద్యార్థిని బి సహస్ర 951/1000, ఐఎం గ్రూపులో కే శ్యామల 940/1000, సీఈసీ గ్రూపులో బి నిహారిక 931/1000, యు.ఆర్.జె.సి.కి చెందిన ఎంపీసీ విద్యార్థిని కే. వనిత 931/1000 మార్కులు సాధించి భద్రాచలం గిరిజన గురుకులానికే వన్నెతెచ్చారని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు. పిల్లల విజయంలో కీలక పాత్ర పోషించిన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందానికి ప్రశంసలు అందజేశారు

# ఇంటర్ ఫలితాల్లో ఆదివాసీ బిడ్డ 'స్టేట్' రికార్డు

- ఒకేషనల్‌లో 991 మార్కులతో రేఖానందిని ప్రభంజనం





భద్రాచలం, ఏప్రిల్ 13 డిడి9 వార్త

కష్టపడి చదివితే ఆకాశమే హద్దు అని నిరూపించింది ఆ ఆదివాసీ బిడ్డ. భద్రాచలం సిద్ధార్థ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న తెల్లం రేఖానందిని, తాజాగా విడుదలైన ఫలితాల్లో కళ్లు చెదిరే మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచింది.

వివరాల్లోకి వెళ్తే:

మొత్తం 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మారుమూల ప్రాంతం నుంచి వచ్చి, పట్టుదలతో చదివి ఒకేషనల్ విభాగంలో ఈ అరుదైన ఘనత సాధించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

మురిసిపోయిన తల్లిదండ్రులు:

తమ కుమార్తె రాష్ట్ర స్థాయిలోనే టాపర్‌గా నిలవడంతో రేఖానందిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. "రెక్కాడితే గాని డొక్కాడని మా కష్టాన్ని మా బిడ్డ గుర్తించింది. ఈ రోజు రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకు సాధించి మా పేరు నిలబెట్టింది" అని వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా రేఖానందినికి మిఠాయిలు తినిపించి కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు.

సిద్ధార్థ ఒకేషనల్ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు కూడా రేఖానందిని ప్రతిభను కొనియాడుతూ, ఇతర విద్యార్థులకు ఆమె ఒక స్ఫూర్తి అని పేర్కొన్నారు.

# కూనవరం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సీమంతం, అన్నప్రాసన వేడుకలు..

**మణుగూరు.ఏప్రిల్ 13 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని కూనవరం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నాడు సీమంతం, మరియు అన్నప్రాసన వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు, గర్భిణీ స్త్రీల శ్రేయస్సే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.మహిళలు,తల్లులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మూడవ వార్డు సభ్యులు మిడిదొడ్ల లోకేష్ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి సంప్రదాయం అని అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేసి, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, మరియు ఆరోగ్య సంరక్షణ గురించి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత, మూడవ వార్డు సభ్యులు మిడిదొడ్ల లోకేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం

- **చెరుకూరు–ఆర్లగూడెం సీసీ రోడ్డు పనులకు శ్రీకారం – రూ.3 కోట్ల మంజూరు**



**వాజేడు, ఏప్రిల్ 13 (డీడీ9 వార్త)**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చెరుకూరు నుండి ఆర్లగూడెం వరకు సుమారు మూడు కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఐటీడీఏ సహకారంతో సి ఆర్ ఆర్ నిధుల కింద రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ఈ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా, చెరుకూరు సర్పంచ్ వాసం రాజబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న చెరుకూరు, చింతూరు, ఆర్లగూడెం గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణం ద్వారా భారీ ఉపశమనం కలుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏఈ పి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నం ఎల్లయ్య, వత్సవాయి జగన్నాధరాజు, నల్లగాసి రమేష్, తల్లడి నాన్నబాబు, కాకర్లపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కె సి ఆర్ పాలనలో టి బి జి కె ఎస్ చొరవ తోనే...

- **అంబేద్కర్ జయంతి నాడు సింగరేణి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు..**
- **లక్ష రూపాయల నిధులతో ఘనంగా వేడుకలు.**



**మణుగూరు.ఏప్రిల్ 13 (డి డి 9వార్త)**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్టికల్ 3 రాజ్యాంగంలో పొందుపరచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కళను సాకారం చేసిన వైతాళికుడు, కార్మిక హక్కుల సూర్యుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 నాడు సింగరేణి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుందని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. విశ్వ మానవుడు, విప్లవానికి చిహ్నం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కార్మిక బాంధవుడు అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన సాగిందని అందులో భాగంగానే సింగరేణి చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చేయలేని వారి ఊహకే అందని అత్యంత అద్భుతమైన కార్మిక సంక్షేమ పథకాలు, హక్కులు రూపకల్పన చేసి సింగరేణి కార్మిక వర్గానికి అందించి కార్మిక మనసులో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప మనసున్న నాయకుడి గా కేసీఆర్ కీర్తి ఘటించారని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ధ్వంసమైన సింగరేణి సంస్థను కేసీఆర్ పాలనలో ఆకాశమే హద్దుగా సింగరేణి సంస్థను ప్రగతి బాటలో పయనింపచేసిన ఘనుడు, కార్మికుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న. మనసున్న మారాజు కేసీఆర్ అని సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమ కోసం ఆయన తీసుకున్న ముందస్తు నిర్ణయాలు అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ఉండడం వల్లే అతి తక్కువ సమయంలో సింగరేణి సంస్థ అద్భుతమైన ప్రగతి, కార్మిక సంక్షేమంలో రాకెట్ లా దూసుకు పోయిందని ఆయన తెలిపారు.ఉమ్మడి రాష్ట్ర పాలనలో సింగరేణి సంస్థలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలంటే ఆనాటి పాలకులు అరకొర నిధులు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకునే వారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ నేటి రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ప్రత్యేక చొరవతో సింగరేణి సంస్థ లో ప్రతి ఏటా జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలు ఏరియాలలో వైభవంగా నిర్వహించడానికి 50 వేల రూపాయలు నిధులు పెంచడం జరిగిందని రెండవ సారి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక టి బి జి కె యస్ చొరవ, యస్ సి, యస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ ల విజ్ఞప్తులు మేరకు అంబేద్కర్ జయంతి వేడుకలు పండుగ వాతావరణం తలపించేలా గొప్పగా జరిపేందుకు 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని నేడు రాష్ట్రంలో కేసీఆర్ పాలన లేనప్పటికీ కేసీఆర్ పాలనలో మంజూరు అయిన నిధులు కేటాయింపులతో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం కేసీఆర్ పాలన ను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు నిధులు తగ్గించకుండా ఏరియాకు లక్ష రూపాయలు నిధులు మంజూరు చేసిన సింగరేణి చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి కి, డైరెక్టర్ (పా) గౌతం పొట్రూ గారికి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్ కుమార్, సాంబార్ రాజ శేఖర్ దిశెట్టి రమేష్, పి కె నాగరాజు, ఇజ్రాయిల్ మస్తాన్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు మృతి పై విచారణ జరిపించాలి...

- **సిపిఎం డిమాండ్..**



**గోవిందరావుపేట,ఏప్రిల్,13(డి డి 9 వార్త )**

బాలుడి మరణానికి కారణమైన ఘటనపై విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని తారక రామ కాలనీకి చెందిన ఇరుగు అశ్విని నందన్ పసి బాలుడు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పసి బాలుడు మృతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.గోవిందరావుపేట గ్రామపంచాయతీ పాలకమండలి కోతుల నివారణ లో భాగంగా విశాహారాన్ని చిన్న పిల్లలు ఆడుకునే ప్రాంతంలో పెట్టడాన్ని వారు తప్పు పట్టారు. గ్రామ పంచాయతీ పెట్టిన విష ఆహారం తిని ముక్కుపచ్చలారని పసి బాలుడు అశ్విని నందన్ మృతి చెందడం జరిగిందని ఆరోపించారు. కోతుల నివారణకు అనేక మార్గాలు ఉన్నాయని ఆయన తెలిపారు . కోతుల నివారణ కోసం ఇలాంటి విధానాన్ని అవలంబించడం ఘోరమని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కోతుల నివారణ పేరుతో వారి తల్లిదండ్రులకి తీరని శోకాన్ని మిగిల్చారని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఉన్నత అధికారులతో విచారణ జరిపి బాలుడి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు వాస్తవాలను బయటికి రానివ్వకుండా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు . ఇలాంటి తప్పుడు విధానాలు మానుకోవాలని హితవు పలికారు.అదేవిధంగా ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గుండు రామస్వామి అంబాల మురళి,కడారి నాగరాజు, కోటే కృష్ణారావు, రాజు,సదానందం ,ఐలయ్య, నాగేష్ పాల్గొన్నారు.

# గంటలోనే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన కొత్తూరు పోలీసులు

**కొత్తూరు 13 ఏప్రిల్ డిడి9 వార్తా ప్రతినిధి**



తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను గంట వ్యవధిలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన కొత్తూరు పోలీసులపై ప్రశంసల వెల్లువ కురుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుమ్మరిగూడ పరిసర ప్రాంతంలోని పార్క్‌లో ఆడుకుంటూ గూడూరు వైపు వెళ్లిన చింటూ, బుజ్జి అనే ఇద్దరు చిన్నారులు దారి తప్పిపోయారు. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన కొత్తూరు పోలీసులు చిన్నారులను స్టేషన్‌కు తీసుకెళ్లి వారి వివరాలు సేకరించారు. ఆపై గంట వ్యవధిలోనే వారి తల్లిదండ్రులను గుర్తించి రాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా వేగంగా స్పందించి చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రులకు చేర్చిన కొత్తూరు పోలీసులను స్థానికులు అభినందించారు.



# ప్రజావాణికి 67 ఫిర్యాదులు

- ఫిర్యాదులను పరిష్కరించి న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఏప్రిల్13):**

రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సోమవారం సమీకృత సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (67) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-29 , ఇతర శాఖలు 38 , మొత్తం 67 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం లో తాగునిటీ కొరత రాకుండా చూడాలని,గురుకులాల్లో, హాస్టల్ లో అర్హత కలిగిన బాలికలందరికి హెచ్ పీ వీ టీకా ఇవ్వాలని సంబంధిత అధికారులకి సూచించారు.

అనంతరం 13042026 నుండి 18042026 వరకు జరిగే "అరైవ్ అలైవ్" రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి(రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

- అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం
- అవగాహన సమావేశం-కమిటీలు ఏర్పాటు

**బోనకల్,ఏప్రిల్ 13,(డీడీ9 వార్త):**

అరైవ్అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన చొరవకు అనుగుణంగా,మండలంలోని వివిధ గ్రామాలలో అవగాహన సమావేశాలను ఎస్సై పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించబడ్డాయి. ఈ సంధర్భంగా చిరునోముల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ అనుమోలు చంద్రకళ హాజరయ్యారు,ఎస్సై వెంకన్న మాట్లాడుతు ప్రజలకు హెల్మెట్ ధరించడం,మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి క్రమశిక్షణను పాటించడం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు, రహదారి భద్రత మరియు ప్రమాదాల నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అలాగే మండలం వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో రహదారి భద్రతా కమిటీలు ఏర్పాటు చేసి ఈ కమిటీలు బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం,రహదారి భద్రతా చర్యల అమలుకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాలు ప్రజాపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రహదారి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా నిరహిస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబానికే శాపం

- -రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత మహాదేవపూర్ సీఐ వెంకటేధ్వర్లు

**మహాదేవపూర్ ఏప్రిల్ 13 ( డిడి 9 వార్త )**



ఒక్క వ్యక్తి నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదం జరిగితే అది ఒక కుటుంబానికే శాపం గా మారుతుందని మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.

మండలంలో ని మహాదేవపూర్, బొమ్మాపూర్ గ్రామాల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రత కార్యక్రమం ప్రారంబించి గ్రామ రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలను సోమవారం నాడుఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా మహాదేవపూర్, బొమ్మాపూర్ గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో నూతనంగా గ్రామ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసి, వారితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కార్యక్రమం కేవలం ఒక వారం రోజుల వేడుక కాదని, ఇది ప్రతి ప్రాణాన్ని కాపాడే ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాలు ప్రజల్లో రోడ్డు నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి ప్రాణాంతక తప్పిదాలను అరికట్టడం అని అన్నారు. గ్రామ స్థాయి నుండే రోడ్డు భద్రత కమిటీల ద్వారా స్థానిక సమస్యలను గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించడం లాంటివి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే సామాజిక, వ్యక్తిగత నష్టాలను వివరించారు, ఒక వ్యక్తి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదం జరిగితే, ఆ వ్యక్తిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడుతుందని, ఇంటి యజమానిని కోల్పోయిన కుటుంబాల్లోని పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసే తప్పులు, అతివేగం జీవితాంతం కోలుకోలేని గాయాన్ని మిగిలిస్తాయి అని ఆయన హెచ్చరించారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాల్లో యువత ఎక్కువగా ప్రాణాలు కోల్పోవడం దేశానికి, రాష్ట్రానికి పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు) గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని సీఐ తెలిపారు. కొత్తగా ఏర్పాటైన గ్రామ రోడ్డు భద్రత కమిటీలు తమ గ్రామంలో మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని, గ్రామస్తులకు నిరంతరం ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించాలని కోరారు.

అనంతరం సభకు హాజరైన వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. నేను ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించను, హెల్మెట్ ధరిస్తాను, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించను అంటూ గ్రామస్తులు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, సెకండ్ ఎస్సై సాయి శశాంక్ లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# పాఠశాల సమస్యలపై చిన్నారులు రోడ్డుపై ధర్నా..

- మాకు న్యాయం కావాలి, మాకు టీచర్ కావాలి.

**ఏప్రిల్ 13 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం బోధపురం గ్రామంలోని వంటి పూట బడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈనెల 10న మంత్రి సీతక్క పర్యటన సమయంలో విద్యార్థులు ,తల్లిదండ్రులు, గ్రామస్తులు కలిసి మంత్రి కాన్వాయ్ ని అడ్డుకొని సమస్యలను విన్నవించగా, మూడు రోజుల్లో పరిష్కారం చేస్తామని కలెక్టర్కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలు అమలు కాకపోవడంతో ఆగ్రహించిన విద్యార్థులు మళ్ళీ రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న ఈ పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని, సిది లావస్థలో భవనాలను తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ధర్నా కారణంగా రహదారికి ఇరువైపులా రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయి వాహనాలు భారీగా నిలిచిపోయాయి. మండుటెండలో చిన్నారులు చేసిన ఆందోళన పై అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరగా, విద్యార్థులు మాకు న్యాయం కావాలి, మాకు టీచర్ కావాలి అంటూ నినాదాలు చేశారు. అధికారులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

# పినపాక నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి..

- ఎంపీ రేణుకా చౌదరికి సామాజిక కార్యకర్త కర్నె రవి వినతిపత్రం.

**మణుగూరు,ఏప్రిల్ 13 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గ పరిధిలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పలు కీలక సమస్యలను పరిష్కరించి, ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి ని కోరారు. ఈ మేరకు ఎంపి గారికి వినతిపత్రం సమర్పించారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

గ్రామ పంచాయతీగా మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలన్నది స్థానిక ప్రజల ప్రధాన కోరిక అని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.రైల్వే నిర్వాసితులకు న్యాయం: భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే పూర్తిస్థాయి పరిహారం చెల్లించి న్యాయం చేయాలన్నారు.

మణుగూరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలను ఇక్కడే శాశ్వత భవనంలో కొనసాగించాలని, అలాగే సింగరేణి ఓబి (OB) కంపెనీలలో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

మణుగూరు 100 పడకల ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేసి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే కరకగూడెం మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే గతంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని విన్నవించారు. అర్హులైన రైతులకు పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని మరియు ధాన్యం భద్రపరుచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్/గోదాములు నిర్మించాలని కోరారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ఈ సమస్యల పరిష్కారం ఎంతో అవసరమని,రేణుక చౌదరి గారు ప్రత్యేక చొరవ చూపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయించాలని కర్నె రవి విజ్ఞప్తి చేశారు.



# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**చర్ల, ఏప్రిల్ 13 (డిడి 9 వార్త )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో రోడ్డు భద్రత కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే వారోత్సవాలలో అరైవ్ అలైవ్ ప్రచారకార్యక్రమంలో 'మన కుటుంబానికి ఒక వాగ్దానం' అనే నినాదంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, తహశీల్దార్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ, ఎస్సై నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత మన అందరి బాధ్యత కనుక రోడ్డుపైన ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని ప్రతి వాహన దారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెనని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలియజేశారు. ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే తీవ్ర



నష్టం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆటో డ్రైవర్లు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో
# షైన్ హై స్కూల్ విద్యార్థి స్టేట్ సెకండ్ ర్యాంక్

- **స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన సాయి హర్షిని సన్మానించిన షైన్ యాజమాన్యం**



**బోనకల్,ఏప్రిల్ 13,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని స్థానిక షైన్ హై స్కూల్ విద్యార్థిని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన మొగుళ్లపల్లి సాయి వర్షిణి ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో స్టేట్ 2వ ర్యాంక్ సాధించింది.ఈ సందర్భంగా స్కూల్ మానేజ్మెంట్,స్టాఫ్ మెంబెర్స్ సాయి హర్షినికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా విద్యార్థిని సాయి హర్షిని మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఇంటర్లో 470 కి గాను 468 మార్కులు సాధించినట్లు తెలిపారు. తను ఈ విజయం సాధించడానికి తల్లిదండ్రులు ఒక కారణం అయితే షైన్ హై స్కూల్ కూడా మరొక ముఖ్య కారణం అన్నారు,తను నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ఇక్కడే చదువుకున్నాను అని చెప్పారు.పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ మన షైన్ హై స్కూల్ ఎప్పుడు విద్యార్థుల విజయానికి చిరునామా గా ఉంటుంది అని, విద్యార్థులను పోటీ ప్రపంచానికి దీటుగా తయారు చేయడమే వారి లక్ష్యం అన్నారు. విద్యకి మాత్రమే వ్యక్తి తలరాత మార్చే శక్తి ఉందని,అలాంటి విద్య అందించే విషయం లో ఎప్పుడు ముందు ఉంటామని,విద్యార్థుల బంగారు భవిషత్తు కి బాటలు వేయడానికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తాం అని అన్నారు..విద్యార్థిని తండ్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అయినప్పటికి, విద్యార్థుల చదువు విషయం లో ఎక్కడ వెనకడుగు వేయకుండా,పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్న షైన్ హై స్కూల్ మానేజ్మెంట్,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలోకరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా,డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారి అంగన్‌వాడీ దిశగా – భవిష్యత్ బలోపేతం

- **పిల్లల భవిష్యత్తుకు అంగన్‌వాడీ మొదటి అడుగు**
- **బాలల అభివృద్ధికి అంగన్‌వాడీ తప్పనిసరి**
- **పిల్లల ఆరోగ్యం, విద్య కోసం అంగన్‌వాడీ చేరికలు పెంచాలి**
- **చిన్నారుల బంగారు భవిష్యత్తుకు అంగన్‌వాడీ చేరికలే బాట**
- **మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**



**కొత్తూర్ ఏప్రిల్ 13 ( డిడి 9 వార్తా ప్రతినిధి )**

అంగన్‌వాడీ సెంటర్లలో రెండున్నరేళ్ల పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులు అధికారులకు సహకరించాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలోని మక్తగూడ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గోకుల శ్రీరాములు హాజరై ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలని, చిన్నారుల మానసిక, వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములు గౌడ్,సెక్రటరీ రవళి, వార్డ్ సభ్యులు బోకుల రాజు, బీటెక్ రాందాస్,చందర్,కృష్ణ, రజిత,లావణ్య,యశోద, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సత్యం,ఆశా వర్కర్లు జయమ్మ, అంగన్వాడీ టీచర్ రెజీనా,శ్రీదేవి, నాట్కో సూపర్వైజర్ జ్యోతి, నాట్కో టీచర్ అరుణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- **ప్రమాదాల నివారణకు "అరివ్ ఆలీవ్" అవగాహన కార్యక్రమం**
- **పస్రా పోలీస్**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 13 (డి డి 9 వార్త)**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు "అరివ్ ఆలీవ్" అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, డీఎస్పీ కిషోర్ సూచనలతో, పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. ఈనెల 13 నుండి 18 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. అధికారులు మాట్లాడుతూ—— ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ఉపయోగించాలి వాహన పత్రాలు ఎప్పుడూ వెంట ఉంచుకోవాలి వాహనం సక్రమ స్థితిలో ఉండేలా చూసుకోవాలి అని సూచించారు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే హెల్మెట్ అలవాటు చేయాలని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని కోరారు. ప్రమాదాల వల్ల కుటుంబాలు కోల్పోయే బాధను గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై పోస్టర్లు విడుదల చేసి ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, పోలీస్, రవాణా, ఆరోగ్య, విద్య, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు.

చివరిగా కార్యక్రమంలో పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# AK తండా దారుణంపై ఎమ్మెల్యే గారిని సూటిగా ప్రశ్నించిన గిరిజన నేత

**పాలకుర్తి ఏప్రిల్ 13(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం AK తండా గ్రామంలో జరిగిన దారుణ ఘటనపై గిరిజన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారిని నేరుగా ప్రశ్నించారు బాధితురాలికి న్యాయం ఎప్పుడు చేస్తారు? నిందితులను పూర్తిగా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించే విషయంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తోంది? అని నిలదీశారు గిరిజనుల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి - నిందితులకు కఠిన శిక్షలు విధించాలి అని గిరిజన నేతలు స్పష్టం చేశారు బాధితురాలిని అక్కలా చూస్తాం" అని చెప్పడం సరిపోదని నిందితులకు కఠిన శిక్షలు విధించి, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు గిరిజనుల న్యాయ పోరాటాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరైంది కాదని ప్రజాప్రతినిధులు తమ బాధ్యత గుర్తుంచుకోవాలని హెచ్చరించారు



# మూసి బాధితులకు అండగా ఉంటాం

- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 13 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హైదర్‌గూడ ప్రాంతంలో స్థానికుల భూములను అక్రమంగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ఖండిస్తూ స్థానికులు న్యాయం కోసం పోరాటం పేరిట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తోకల శ్రీనివాస్ రెడ్డి,ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసి బాధితులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన నష్టపరిహారం చెల్లించకుండా రైతులను మభ్య పెడుతున్నారని అన్నారు.గాంధీ పేరు చెప్పుకుంటూ రైతులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం ,బడా బాబుల ప్రయోజనాల కోసం రైతులను బలి చేస్తుందా.? ఇది ఎక్కడి న్యాయం.?" అంటూ తీవ్రంగా ప్రశ్నించారు.పెద్దల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ కాపాడుకున్న రైతుల నుంచి ఇప్పుడు వాటిని తీసుకోవడం సరైన విధానం కాదని ఖండించారు.బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమస్యపై సరైన పరిష్కారం చూపించి, రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,బాధితులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూ బాధితులు,పలువురు పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం

**ఖమ్మం:ఏప్రిల్ 13(డిడి 9 వార్త)**

ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బను కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు ఈ యొక్క శిబిరం నందు ప్రముఖ హాస్పిటల్ హైదరాబాద్ యశోద వైద్య బృందం చే నిర్వహించబడింది ఖమ్మంలోని ప్రముఖ నేత్ర వైద్యులు వాసన్ ఐ కేర్ వారు మరియు సాయి కేర్స్ డెంటల్ వారు పాల్గొనడం జరిగింది sఈ శిబిరంలో డాక్టర్ పర్యవేక్షణలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో గుర్రాల పాడు ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర మహేష్ మరియు స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ రావు కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి సబ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది

సంఘం సలహాదారులు అదాలత్ నరేంద్ర

వారి సలహా మేరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మరో గౌరవ సలహాదారుడు వెంపటి వెంకటేశ్వర్లు మరియు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, అధ్యక్షుడు నూనావత్ కిషన్. మరియు సెక్రటరీ జానీ పాషా, ట్రెజరర్ ఆకుల సైదులు ,ఉపాధ్యక్షుడు sk నజీర్ పాషా , కాత్రం గిరి , గోవింద భద్రం, ట్రెజర్ 2 ముది శెట్టి రామూర్తి, జెయింట్ సెక్రటరీ నామాల నరసింహారావు, EC మెంబెర్స్ అంజి, మిగతా గ్రూప్ సభ్యులు ఉట్లు రఘు ,దుర్గా రావు, వీరబాబు, పాల్గొనడం జరిగింది

ఈ వైద్య శిబిరం నందు ఖమ్మం అండ్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు చేయించడం జరిగింది.

# కరెంటులో వొల్టేజి లేకుండా పరిస్కారం పనులు,,,!!

- ప్రజలకు లోవొల్టేజి రాకుండా పైపుల పిట్స్ కిమొదల్లో నీళ్లు,,,
- ఎండతీవ్రత వలన కరెంట్ లో వొల్టేజి వస్తది,,,
- కాటాపురంలో వార్డుల వారిగా పైపుల పిట్స కి క్యూరింగు,,
- అధికారులు,, సిబ్బందిసేవలు మరువలేని వనిహర్షం,,,

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త ఏప్రిల్ 13**





ఎండతీవ్రత పెరిగింది విద్యుత్ స్తంబాల మొదల్లలో పైపుల పిట్స్ కు నీటితేమ తగ్గిపోతుంది ఎర్తుతీగతొ విద్యుత్ సరఫరాను ఆటంకపరుస్తుంది ఈక్రమంలొ విద్యుత్ పూర్తిగా ఇండ్లకు రాకుండా నిలువరింప జేస్తుంది ఈవిషయమును తెలుసుకున్న అధికారులు వెంటనె నివారణ పనులు చేపట్టెందుకు పూనుకున్నారు మండలంలోని కాటాపురం లొ ఈపనులు ప్రారంబించెను వార్డులవారిగ వాటర్ ట్యాంకుద్వార నీటిని స్తంబాల మొదల్లలొ పోసిక్యురింగు అయెందుకు దోహదం అవుతుంది పనులను లైన్ మె న్ కూచనసతీష్ ఆద్వర్యంలొ నడుస్తున్నవి విద్యుత్ శాఖ పై ఉన్నతాదికారులు ములుగు ఆదేశాల మేరకు ,,మండలం లొ గ్రామాలవారిగా ఈనులు చకచక సాగుతున్నాయి విద్యుత్ అధికారులు తాడ్వాయి లొ ఒకటీమ్,,మేడారంలొ మరొకటీమ్ ఈవిధంగా పనులు చేస్తు ప్రజలకు సేవలను అందిస్తున్నారు ప్రతిరోజు ఉదయం ఎండతీవ్రత పెరిగె దాక మళ్లీ సాయంత్రం నుంచి చీకటి పడెదాక స్తంబాల మొదల్లల్లొ ఉన్నపైపు పిట్స్ కు నీటిని నింపితె విద్యుత్ లోవొల్టెజిని నివారించడం సాద్యపడుతుంది ఈక్రమంలొ ప్రజలకు గ్రామాలలొ విద్యుత్ లోవొల్టెజి రకుండా ఎల్లప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుంది ఈకార్యక్రమంలొ విద్యుత్ సిబ్బంది హరీష్ సర్వయ్య,, పల్నాటినరేష్ కుమార్ సేవలందిస్తున్నారు, విద్యుత్ స్తంబాల కిందగలపైపుల పిట్స్ మొదల్లొలొ నీటిని క్యూరింగు చేసెందుకు యంత్రము లేనంబున గ్రామపంచాయితీ వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ ను సాయంగా పంపినందుకు సర్పంచు దిడిమొహన్ రావు ఉపసర్పంచు పాలకుర్తి బాబు కారోబార్, సిబ్బందికి ప్రజల తరపున విద్యుత్ అధికారుల సిబ్బంది దన్యవాదాలు

# కంకర పరిచారు రోడ్డు వేయకుండా కాలయాపన చేస్తుండ్రు

- రూ.22.20 లక్షలతో శంఖుస్థాపన చేసి 10 నెలలు
- శిలాఫలకానికే పరిమితమైన పనులు
- పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందిగా మారిన వైనం
- రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న కంకర రోడ్డు
- తక్షణమే రోడ్డు వేయాలంటున్న
- భగత్ సింగ్ కాలని అధ్యక్షులు రవీందర్ కుమార్,ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 13 డిడి 9 వార్త**

బండ్లగూడ జాగీర్ కిస్మత్పూర్ 9 వ డివిజన్ భగత్ సింగ్ కాలనిలో గత సంవత్సరం 6 వ నెలలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.22.20 లక్షల అంచనా వ్యయంతో శంఖుస్థాపన చేసి నేటికి 10 నెలలు గడుస్తున్నా,కంకర పోసి అలాగే వదిలేశారని, కాలని అధ్యక్షులు రవీందర్ కుమార్,ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్,కార్యదర్శి గిరి గౌడ్,చెన్నయ్య,ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు పట్టించుకోవడం లేదు,మాజీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. పదవిలో ఉంటేనే పట్టించుకుంటారా అని మాజీ ప్రజా ప్రతినిధులపై తీవ్రంగా మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే. రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ కిస్మత్పూర్ 9వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు తీవ్రంగా ఆలస్యమవడంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం జూన్ నెలలో ఎంజీఎఫ్ నిధులు రూ.22.20 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంఖుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటికి దాదాపు 10 నెలలు గడిచినా పనులు పూర్తికాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంకర మాత్రమే పరిచి పనులను మధ్యలోనే వదిలేయడంతో రహదారి దారుణ స్థితికి చేరుకుంది. వర్షాలు పడితే బురదగా మారడం,ఎండకాలంలో దుమ్ముతో ఇబ్బందులు తలెత్తడం వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారను వాపోతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు సాయంత్రం వేళల్లో ఆరు బయట ఆడుకోవడానికి వీలు లేకుండా పోయిందని, వృద్ధులు,మహిళలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పలు సందర్భాల్లో వాహన దారులు అదుపుతప్పి కింద పడి గాయాల పాలు అయ్యారని గుర్తుచేశారు.ఈ విషయంపై కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ కుమార్, ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కార్యదర్శి గిరి గౌడ్, సభ్యుడు చెన్నయ్య తదితరులు తీవ్రంగా స్పందించారు.శంఖుస్థాపన చేసి ఫొటోలు తీసుకోవడం తప్ప అసలు పనులు జరగడం లేదు.అధికారులు పట్టించుకోవడం లేదు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే నాయకులు స్పందిస్తారా.?అంటూ మాజీ ప్రజా ప్రతినిధులపై మండిపడ్డారు.రోడ్డు పనులు శిలాఫలకానికే పరిమితమై పోయాయని, ప్రజల సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు.కంకర రోడ్డు కారణంగా కాలనీలో రాకపోకలు సైతం కష్టతరంగా మారాయని,అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు రావడంలో కూడా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని, కాలనీవాసుల ఇబ్బందులను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించి

పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# అశ్వారావుపేట అభివృద్ధిపై మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే, మున్సిపల్ ప్రజాప్రతినిధుల భేటీ...

**అశ్వారావుపేట:ఏప్రిల్ 13 ( డిడి9 వార్త)**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ జూపల్లి రమేష్ బాబు మరియు కౌన్సిలర్లు సోమవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ బృందంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, వివిధ వార్డుల కౌన్సిలర్లుకి తుమ్మల సాల్వతో సన్మానం చేశారు. ఆ తర్వాత కార్యక్రమం లో తుమ్మలను వైస్ ఛైర్మన్ జూపల్లి రమేష్ కౌన్సిలర్లు తుమ్మలకు సాలువతో సత్కరించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో మన రాష్ట్రానికి ఇది ముఖద్వారం అని ఏపీ వైపు నుండి వచ్చే వారు తెలంగాణలోకి ప్రవేశించగానే అశ్వారావుపేట పట్టణం ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా కనిపించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచేలా అశ్వారావుపేట ముందు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు కౌన్సిలర్లు వార్డుల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని తమ సమస్యలను మంత్రికి వివరించారు.



# నేడు పసర జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సమావేశం

- నూతన కమిటీ ఎన్నిక – 2028 వజ్రోత్సవ వేడుకపై దృష్టి




**గోవిందరావుపేట, ఏప్రిల్ 13 ( టి డి 9 వార్త)**

మంగళవారం పసర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సర్వ సభ్య సమావేశం. (నేడు)ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ తెలిపారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆహ్వానం పలికారు. 198182 పదవ తరగతి బ్యాచ్ నుండి 2018 19 బ్యాచ్ వరకు చెందిన పూర్వ విద్యార్థులు, వారి వారి బ్యాచ్‌ల ప్రతినిధులు సకాలంలో విచ్చేసి సమావేశంలో పాల్గొనాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా, ఈసారి ఎన్నుకోబడే నూతన కమిటీకి ప్రత్యేక బాధ్యతలు ఉండనున్నాయి. కార్యవర్గ సమావేశంలో ఇప్పటికే ప్రతిపాదించి ఆమోదించిన ప్రకారం, 2028లో నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించే బాధ్యత నూతన కమిటీపై ఉండనుందని పేర్కొన్నారు. అదేవిధంగా, 198182 నుండి 201819 వరకు ప్రతి బ్యాచ్ నుండి ఒక్క సభ్యుడిని కమిటీలోకి తీసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పూర్వ విద్యార్థులందరూ ఐక్యంగా పాల్గొని సంఘం కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలని కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు. పాఠశాల అభివృద్ధి మరియు పూర్వ విద్యార్థుల ఐక్యతను బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బడి పండుగతో చరిత్ర సృష్టించిన పసర జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పక్కపక్కనే నివసించే వారు కూడా కలిసే పరిస్థితి లేని రోజులలో, గోవిందరావుపేట మండలం పసర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఐక్యంగా నిలిచి ఆదర్శంగా నిలిచారు. 198182 నుండి 201718 వరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే సంఘంగా ఏర్పడి ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన పూర్వ విద్యార్థుల సంఘం గురువులు, పూర్వ విద్యార్థులందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి "బడి పండుగ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం విశేషం. ఈ బడి పండుగ తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అద్భుతంగా నిలిచే విధంగా నిర్వహించబడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల పట్ల పూర్వ విద్యార్థుల్లో అనుబంధం మరింత బలపడింది. బడి పండుగ విజయంతో ప్రేరణ పొందిన సంఘం పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా ముందుకు సాగుతోంది. పూర్వ విద్యార్థుల సమిష్టి కృషి పాఠశాలకు కొత్త దిశానిర్దేశం చేస్తున్నదని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.

# ఐటిడి ఏ ను గాలికోదిలి నట్లేనా..?

- రాజులేని రాజ్యంగ మార్చిన వ్యవహారం,,,
- ప్రభుత్వం పట్టించుకోదు పి ఒ నియమకం జరుగదు,,,
- అభివృద్ది కుంటుపడినట్లేకథా
- పేరుకే ప్రజావిజ్ఞప్తుల దినం అవి పరిస్కారం ఏది?
- ఇంచార్జిగా కలెక్టర్ ఉండె సమ స్యలు అధికారులు పరిస్కరిం చేనా?,,




**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త ఏఫ్రిల్ 13**

గిరిజనుల అభివృద్ధికోసంనెలకొల్పిన ఐటిడి ఏ ను గాలికొ దిలేసినట్లేనా? అని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి చాలా కాలంగా గిరిజనుల అభివృద్ధిని అధికారులు పట్టిచుకోవడం లేదు ఏదొ వచ్చా మ తిరిగి ఇండ్లకు వెల్లామా అనేదె నడుస్తుంది కాని ఏనా డు క్యాబిన్యలొకి విధులకు వచ్చిన ఆయాశాఖల సబ్బంది కార్యాలయం కు వస్తె ఏమైన ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులు పరిస్కరిస్తున్నది లేనిది తనీఖి లేకపోవడంతొ అవిచెత్తబుట్ట పాలవుతు పరిస్కారానికి నొచుకోవడం లేదంటున్నారు ఇప్పుడు పీ ఒ లేకపోవడంతొ కార్యాలయం రాజులేని రాజ్యముగా మారిందనె విమర్సలు వస్తున్నాయి పి ఒ ఉన్నప్పడె అధుకారులు ఇష్టారాజ్యంగా ఉండేది ఇప్పుడైతె ఎవరు అడిగెవాల్లె లేకపోలెదు ఇంచార్జిగా ములుగు కలెక్టర్ ఉన్నారు అక్కడనె బిజిగా ఉంటుంది ఐటిడి ఏను ఏం చూస్తరు, గ్రీవెన్స్ డె పేరుకె నడుస్తుంది ప్రజలు ఇచ్చిన అర్జీలు రెండునెలలుగా పరిస్కరించలేదు బాదితులు రెండుద ఫాలుగా వస్తె బీరువాలొ మీదర ఖాస్తులు దొరుక డంలేదనడంతొ బారమంతా బజారున పడినట్లుగా ఆశలు చంపుకుని పోతున్నారు ఇదిలా ఉండగా ఐ టిడి ఏ కు ఇప్పటికి పి ఒ ను నియమించలేదు ప్రభుత్వం ఈకార్యాల యన్ని గాలికివదిలేసిన్టుంది అని గిరిజన సంఘాలు తీవ్ర విమర్సలు చేస్తున్నారు గిరిజ నెల బతుకులు బలిపశులుగా అయినట్లె అంటున్నారు, కనీసం మంత్రి అయినా ప్రత్యే కదృష్టిపెట్టి వెంటనె ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి పి ఒ ను నియమించాలని కోరుతు న్నారు,

# శివతాండవం చేసినా డిస్కో డ్యాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటాం

- బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి




**రాజేంద్రనగర్ ఏప్రిల్ 13 డిడి 9 వార్త**

మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు అంశం రాష్ట్ర రాజకీయాల్లో రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రాజెక్టు అమలులో పారదర్శకత లేకపోవడంతో ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నలంద నగర్‌లో మూసీ బాధితులు న్యాయం కోసం పోరాటం ఆమె సమావేశం నిర్వహించగా,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి నువ్వు శివతాండవం చేసినా, డిస్కో డ్యాన్స్ చేసినా మూసీ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతాం అంటూ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మూసీ నది బఫర్ జోన్‌ను కేవలం 50 మీటర్లుగా పేర్కొంటున్న ప్రభుత్వం,500 మీటర్ల దూరంలో ఉన్న ఇళ్లకు,భూములకు నోటీసులు జారీ చేయడం ఎలా సమంజసం అవుతుందని ఆయన ప్రశ్నించారు.దీనివల్ల సాధారణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఇది నిజంగా ప్రజల ప్రయోజనాల కోసమేనా.? లేక రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం పన్నిన యత్నమా.? అంటూ ప్రభుత్వ ఉద్దేశాలను ఆయన ప్రశ్నించారు.తమ కుటుంబాలు తరతరాలుగా సాగుచేస్తున్న భూములను ఇలా బలవంతంగా స్వాధీనం చేసుకోవడం సరైన విధానం కాదని, నిషేధిత జాబితాలో పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడుతుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు,మూసీ బాధితులు,పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



# వివాహ శుభకార్యాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల మరియు ప్రజా ప్రతినిధులు..

- ముద్దుల మాడ ప్రాజెక్టును సందర్శించిన మంత్రి తుమ్మల...
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...
- ఐటీడీఏ పీవో బి రాహుల్...

**అశ్వరావుపేట:ఏప్రిల్13 (డిడి 9 వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఈరోజు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, మాజీ మంత్రివర్యులు జలగం ప్రసాద్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ , గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండల కేంద్రంలో నిన్న వివాహం జరిగిన శీమకుర్తి కైలాష్ నాథ్ వనజ దంపతుల కుమారుడు సంజీవ్ కుసుమ ధనలక్ష్మి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మొద్దులమడ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు చిప్పల బాబురెడ్డి దేవి దంపతుల కుమారుడు మద్దులమాడ సర్పంచ్ పండురెడ్డి మేఘమాల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలసి దీవించారు ముద్దుల మాడ విచ్చేసిన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు ఐటిడిఏ పిఓ బి రాహుల్ తో కలిసి 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ముద్దుల మాడ ప్రాజెక్టుని సందర్శించారు తుమ్మల మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం ఎన్నో అడ్డంకులతో ఈ ప్రాజెక్టు పూర్తి చేశామని మారుమూలన ఉన్న ఈ గ్రామాన్ని ఆ రోజుల్లో రహదారి సౌకర్యం లేక ఆదివాసులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన్ని తెలిసిన తుమ్మల ఆ రోజుల్లో ఉన్న ప్రభుత్వంతో మాట్లాడి వారికి రహదారితో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములు అయ్యామని గిరిజనులకు ఆ చెరువు ద్వారా పంటలు పండే విధంగా ఆ రోజుల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వాటిని ఈరోజు రైతులతో అధికారులతో మరియు పార్టీ లీడర్లతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, జలగం ప్రసాద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంక వల్లి వీరభద్రరావు,నిర్మల పుల్లారావు, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్చుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, జ్ఞానాల వెంకటేశ్వరరావు, రాజు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు రామారావు, తోడం నాగేశ్వరరావు, మరియు సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హెల్మెంట్ ధరించు ప్రాణాలు కాపాడు

- రోడ్డు భద్రత మనందరి బాధ్యత
- ఎస్సై ఇనిగల వెంకటేష్

**కన్నాయిగూడెం, ఏప్రిల్ 13 (డిడి 9 వార్త )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కన్నాయిగూడెం మండలంలోని దేవదూల లక్ష్మీపురం గ్రామాలలో రోడ్డు భద్రత కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే వారోత్సవాలలో అరైవ్ అలైవ్ ప్రచారకార్యక్రమంలో 'మన కుటుంబానికి ఒక వాగ్దానం' అనే నినాదంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత మన అందరి బాధ్యత కనుక రోడ్డుపైన ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలియజేశారు. ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. హెల్మెట్ ధరించాలి వెనుక సైడ్ వాహనం మిర్రర్ ను గమనిస్తూ వాహనం నడపాలి.



# భద్రాద్రికి ఐదు పంచాయతీలే ప్రాణవాయువు.. విలీనం అయ్యే వరకు విశ్రమించం!

- **నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతా: రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి**
- **రామయ్య పాదాల చెంతకు చేరాలని ప్రజల ఆరాటం: ఏనుగుల రాకేష్ రెడ్డి**
- **భద్రాద్రి పునరేరీకరణ విస్తృత స్థాయి సమావేశంలో నేతల గర్జన**

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 13 (డిడి9 వార్త)**

"నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో విలీనం చేసే వరకు పోరాడుతూనే ఉంటా.. ఆ రాముడు నాకిచ్చిన వరంగా భావించి పార్లమెంటులో ఈ సమస్యను ప్రస్తావిస్తా" అని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఉద్ఘాటించారు. సోమవారం భద్రాచలంలో నిర్వహించిన 'భద్రాద్రి పునరేరీకరణ విస్తృత స్థాయి సమావేశం'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విభజన సమయంలో భద్రాచలం మొత్తం ఏపీలో కలిపే కుట్ర జరిగిందని, జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల వల్లే పట్టణం తెలంగాణలో మిగిలిందని గుర్తు చేశారు. కేంద్రం మెడలు వంచైనా సరే ఐదు పంచాయతీల సమస్యను పరిష్కరిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**పేగుబంధం తెంచుకోలేం: ఏనుగుల రాకేష్ రెడ్డి**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. భద్రాచలంతో ఐదు గ్రామ పంచాయతీలకు విడదీయలేని పేగుబంధం ఉందని పేర్కొన్నారు. కన్నాయిగూడెం, యటపాక, పిచుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలిపితేనే ఈ ప్రాంతానికి సమగ్ర రూపం వస్తుందన్నారు. ఏపీలో ఉన్న ఈ గ్రామాలను పట్టించుకునే నాథుడే లేడని, అక్కడి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి తీరంలో డంపింగ్ యార్డు సమస్య వల్ల జలాలు కలుషితమవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

**సమిష్టి పోరాటమే శరణ్యం: ఎమ్మెల్యే తెల్లం, పొదెం వీరయ్య**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ.. విభజన వల్ల ఏజెన్సీ ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం సులభమన్నారు. అందరం కలిసి ఏపీ ప్రభుత్వాన్ని సంప్రదించి, సానుకూల వాతావరణంలో సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.







**ఉద్యమ శంఖారావం పూరించిన ఉద్యోగ సంఘాలు**

టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఐదు పంచాయతీల విలీనం భద్రాద్రి పునర్జీవనానికి, తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తామని, జేఏసీ తరపున బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నేతలు గుంటుపల్లి శ్రీనివాసరావు, అమరనేని రామారావు, డెక్క నరసింహారావు, బాలకృష్ణ, చైతన్య భార్గవ్, పెన్షనర్ల సంఘం నేతలు చల్లగుళ్ల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని

# రైతులకు సూచన

**జనగామ ఏప్రిల్ 13 (డిడి 9వార్త ) బ్యూరో**

కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలనపై స్పష్టత

సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయాలని సూచన

అకాల వర్షాలపై రైతులకు అప్రమత్తత హెచ్చరిక రైతుల ఖాతాల్లో సమయానికి చెల్లింపులు చేస్తామని హామీ జనగామ: బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల, కొడవటూరు, నక్కవని గూడెం, రామచంద్రపురం, కొన్నె, పడమటి కేశవపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కోతలు ప్రారంభమైన నేపథ్యంలో 17 శాతం తేమ ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతను పరిశీలించిన తర్వాత మిల్లుల వద్ద తిరస్కరణకు అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ధాన్యం మిల్లులకు తరలించిన తర్వాత తేమ ఉందని చెప్పి తిరస్కరించడం సరికాదని పేర్కొన్న ఆయన, అలాంటి సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. సమస్యలు ఎదురైతే అధికారులతో పాటు మిల్లుల యాజమాన్యంతో చర్చించి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని, సర్పంచులతో మాట్లాడి ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. అకాల వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతుల ఖాతాల్లో డబ్బులు సమయానికి జమ అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, అందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.





## అభివృద్ధిని అడ్డుకోవడమె,,అ టవీశాఖ లక్షమా,,,?

- **ఇమ్మడిగూడెం నుంచి తాడ్వాయికి కరెంట్ లైన్ వద్దనె,,**
- **కమలాపురం నుంచి సప్లయి ఇస్తె తరచూ అంతరాయం,,,**
- **ఓ మండల స్తాయి రెంజర్ బెదిరింపులు,, వసూళ్లె,,,**
- **రైతులు తనసాగు పొలంలొ చెట్లు తొలగిస్తె పైసలు వసూలు చేసె,,,**
- **ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తెస్తె పట్టుకుంటామని బెదిరించె**
- **ఈవ్యవహరం మంత్రిదృష్టికి పోతె చివాట్లుతినె,,,,**
- **ఆ రేంజర్ వ్యవహరంపై ప్రజలు ప్రజాప్రతినిధులు,, మంత్రి సైతం మండిపడె,,,**
- **కరెంట్ రాకుండా 18 గ్రామాల**
- **ప్రజలను కష్టాలు పెడుతుండె**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త ఏప్రీల్ ,13**

అభివృద్ధిని అడ్డుకోవడమె అటవీశాఖ లక్షమా? అనిప్రజలు ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు,, అటవీశాఖలొ ఓ మండలస్తాయి రేంజర్ పనుల ను అడ్డుకుంటున్నారనె ఆరోపనలు వస్తున్నాయి ఇమ్మడి గూడెం నుంచి తాడ్వా యి కి కరెంట్ లైను వేయెద్దని హుఖు జారి నా అనుమతులు లేనిదె వద్దనె ఇప్పటిది కాదని పూర్వ పూర్వకాలం నుంచి లైను ఉంది దానిని సరిచేస్తున్నం అని చెప్పినా వినలేదని కరెంట్ పై అదికారుల ఆమె మద్య వాగ్వివాదం అవుతుంటె ప్రయణికులు విని పలుగ్రామాల ప్రజలకు తెలిపెను, ఈవ్యవహరం ఇంతటితొ పోకుండా కాటాపురు దానిపరిది గ్రామాలలొ ఇందిరమ్మ ఇండ్లపనులు జరుగుతున్నవి వాటికి ఇసుకను వద్దనె పలునిలిచిపోయాయి ఇదేమిటంటె పలు గ్రామాల సర్పంచులు ఇడిగెతె ఇదితమ అటవీపరిదిలొ ఉంది డబ్బులు చేల్లించాలె ఈవిషయం కాస్తమంత్రిదృష్టికి అన్నిగ్రామాలసర్పంచులు పిర్యాదు చేసె

స్వయన మంత్రి పోన్ చేసినట్లు సమాచారం అభివెద్దిని అడ్డుకుంటె కన్జర్ వాటర్ కు మిపై కంప్లైంట్ చేస్తను అని

చివాట్లు పెట్టినట్లు సర్పంచులు పలుగ్రామాల ప్రజలు మంత్రి స్వయని పోన్ చేసి

చేప్పినట్లు తెల్సింది చివాట్లుపెట్టడంతొ వెనక్కి

తగ్గినట్లు తెల్సింది రైతులు సాగుభూముల్లొ ఏదైనచెట్లు ఉంటె తొలగిస్తె తెల్సుకుని వాల్ల ఇంటికి వెల్లిడబ్బులు చెల్లించు లేకుంటె కేసుపెడతానని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు గ్రామాలలొ విమర్సలు వస్తున్నాయి పుండు ముదిరి పాకాన పడిన చందంగా మారితె కష్టాలు కొనితెచ్చుకున్నట్లవుతుందంటున్నారు అటవీశాఖ లొనె ఆ మహిళ రెంజర్ నిర్వాకం పొగసూరడం లేదు

ఇమ్మడి గూడెం నుంచి తాడ్వయికి కరెంట్ లైను మంత్రినె ప్రజల కష్టాలు చూడలేక మంజూరిచేయించెను ఆ మహిళ అధికారి అడ్డుపడితె ఊరుకుటారా? ఏమిజరుగుతుందొ చూడవలసిందె అనిరుద్ధమాల ప్రజలు అంటున్నారు,